జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
శనివారం,21, సెప్టెంబర్ 2024 3 పేజీలు

## పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు




3లో..

# అటవీ అధికారుల జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే

ప్రజా జ్యోతి నిజామాబాద్ సిటీ : అటవీ అధికారుల జోనల్ స్థాయి క్రీడలు శుక్రవారం నగరంలోని నాగారం రాజారాం స్టేడియంలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందన్నారు. ఉద్యోగులు ఆటలు ఆడడంతో ఒత్తిడిని అధిగమించవచ్చని చెప్పారు. క్రీడల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం కూడా పోటీలు కొనసాగనున్నాయి. బాసర సర్కిల్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ శరవనన్, ఆయా జిల్లాల అటవీ అధికారులు నిఖిత, ప్రశాంత్, బాజీరావు పాటిల్, రవి ప్రసాద్, నాగిని భాను తదితరులు పాల్గొన్నారు.


3లో..




## జి జి హెచ్‌లో సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) యంత్రాన్ని ఆవిష్కరణ

### ఆసుపత్రి సూపరిండెంట్ ప్రతిమరాజ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ : నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో SDP మెషిన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిమ రాజ్ మాట్లాడుతూ సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) పద్ధతిని ఉపయోగించి రోగి అవసరాన్ని బట్టి ఒకే దాత నుండి ప్లేట్‌లెట్లను సేకరించడం సులభంగా సాధ్యమవుతుందని తెలిపారు. మరియు ఈ యంత్రం ఖరీదు సుమారు 40 లక్షల వరకు ఉంటుందని, ఒక సారి చేయడానికి ఉపయోగించే పరికరాలు సుమారు 15 వేల వరకు అవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్లేట్‌లెట్స్ ఒక గంటలో రక్తం నుండి విడుదలవుతాయి.




3లో..

## మూడో టౌన్ ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన పంచశీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు

**ప్రజా జ్యోతి నిజామాబాద్ క్రైమ్**

నిజామాబాద్ నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్లో నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై మహేష్ ను గౌతమ్ నగరా పంచశీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మారుతి కొల్తే, సెక్రటరీ వినోద్ కాంబ్లీ,గౌరవ అధ్యక్షులు రామారావు కాంబ్లీ దేవ్రవ్ దేవ్కరే శివాజీ మదనే ప్రీమ్నాథ్ దనే అజయ్ మధలే తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.







## అటవీ అధికారుల జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే

**ప్రజా జ్యోతి నిజామాబాద్ సిటీ :**

అటవీ అధికారుల జోనల్ స్థాయి క్రీడలు శుక్రవారం నగరంలోని నాగారం రాజారాం స్టేడియంలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందన్నారు. ఉద్యోగులు ఆటలు ఆడడంతో ఒత్తిడిని అధిగమించవచ్చని చెప్పారు. క్రీడల్లో నిజామాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శనివారం కూడా పోటీలు కొనసాగనున్నాయి. బాసర సర్కిల్ ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ శరవనన్, ఆయా జిల్లాల అటవీ అధికారులు నిఖిత, ప్రశాంత్, బాజీరావు పాటిల్, రవి ప్రసాద్, నాగిని భాను తదితరులు పాల్గొన్నారు.





# నూతన న్యాయ చట్టాలపై అవగాహన తప్పనిసరి

## పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

**ప్రజా జ్యోతి నిజామాబాద్ క్రైమ్ :**

ఇటీవల అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపై ప్రతిఒక్కరికి అవగాహన తప్పనిసరి అని సీపీ కల్మేశ్వర్ పేర్కొన్నారు. నిజామాబాద్ నగరంలో గురువారం మీడియా ప్రతినిధులకు నూతన చట్టాలపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక సురక్ష, భారతీయ సాక్ష్య అధినియం తదితర చట్టాల గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. నిరంతరం వార్తలు రాసే మీడియా మిత్రులకు ఈ చట్టాలపై అవగాహన ఉంటే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవద్దని.. ఇబ్బందులుంటే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అలాగే వీడీసీల పేరిట చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వర్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ శంకర్ నాయక్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్రెడ్డి, ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి, బోధన్ ఏసిపి శ్రీనివాస్, సీసీఆర్ బీ ఏసిపి శ్రీనివాస్ రావు, ట్రాఫిక్ ఏసిపి నారాయణ,సీఐలు పాల్గొన్నారు.





## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం

**బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**



రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషన్ అభియాన్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు, చిన్నా పిల్లలకు అన్నప్రస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడిఎస్ ఓ జానకి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని అలాగే మొలకెత్తే విత్తనాలను ఆహారంగా తీసుకొని చిన్నపిల్లలకు చాలా రోజుల వరకు తల్లిపాలె తగించాలని బయట దొరికే సెర్లక్ వంటి పదార్థాలను ఆహారంగా తీసుకోవద్దని అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బలమృతంను పిల్లలకు పెట్టాలని అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవాలని మరియు పిల్లలకు నెలసరి టికాలను తప్పనిసరిగా సరియైన సమయంలో ఇప్పించాలని గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం ఈ ఓ గణేష్ రావు మరియు వైద్య సిబ్బంది , ఎంపిడిఓ, ఏ ఎన్ ఎం లు, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజులు జైలు


**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్**

: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించింది. తాగి బైకు నడుపుతుండగా పట్టుకున్న ఒకరికి ట్రాఫిక్ సీఐ వీరయ్య కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం శుక్రవారం నగరంలోని మార్నింగ్ కోర్టులో హాజరుపర్చారు. కాగా.. మేజిస్ట్రేట్ అహ్మద్ మోహియుద్దీన్ నిందితుడికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపారు.

## హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

### నిజామాబాద్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సంచలన తీర్పు


**ప్రజా జ్యోతి నిజామాబాద్ క్రైమ్ :** హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా జడ్జి సునీత కుంచాల శుక్రవారం తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని నాగారంనకు చెందిన షేక్ మాజీద్, ఎల్లమ్మగుట్టకు చెందిన షేక్ జుబేర్లు స్నేహితులు. వారిద్దరు ఆటో నడుపుతుండేవారు. అయితే జుబేర్ భార్య గురించి మాజీద్ పలుమార్లు అసభ్యకరంగా మాట్లాడాడు. దీంతో విసుగు చెందిన జుబేర్ మాజీద్ను మట్టుబెట్టాలని పథకం రచించాడు. ఈ క్రమంలో 2021 డిసెంబర్ 29న రాత్రి కల్లు సేవించేందుకు మాజీద్ను ఫోన్ చేసి పిలిచాడు. అయితే తన చిన్నాన్న షేక్ అతీక్కు విషయం తెలిపి.. ముగ్గురు కలిసి ఆటోలో మాధవనగర్ శివారుకు వెళ్లి కల్లు సేవించారు. అనంతరం మాజీద్ తన వెంట తెచ్చుకున్న కత్తితో అతీక్ సహాయంతో జుబేర్ను పొడిచాడు. జుబేర్ మరణించిన తర్వాత మృతదేహాన్ని వ్యవసాయ కాలువలో పడేసి పారిపోయారు. విచారణ చేపట్టిన డిచ్పల్లి పోలీసులు నిందితులను పట్టుకుని కోర్టులో హాజరుపర్చారు. వీరిద్దరిపై నేరం రుజువు కావడంతో జడ్జి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు



# పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు








## మఠం రేవతి

**ప్రజా జ్యోతి నిజామాబాద్ సిటీ:**

పిసిసి అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నగర కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు మఠం రేవతి గురువారం హైదరాబాద్ లో మహేష్ కుమార్ గౌడ్ కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. పార్టీలో కార్యకర్త స్థాయి నుండి పిసిసి అధ్యక్షులుగా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ ను ఏఐసీసీ మహేష్ అన్న విధేయతకు పట్టం కట్టిందన్నారు. నిజాంబాద్ జిల్లా వాసికి పిసిసి అధ్యక్ష పదవి రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత, మలేఖ,పద్మ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.


# జి జి హెచ్‌లో సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) యంత్రాన్ని ఆవిష్కరన



**ఆసుపత్రి సూపరిండెంట్ ప్రతిమరాజ్**

ప్రజాజ్యోతి నిజామాబాద్ : నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో SDP మెషిన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిమ రాజ్ మాట్లాడుతూ సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డిపి) పద్ధతిని ఉపయోగించి రోగి అవసరాన్ని బట్టి ఒకే దాత నుండి ప్లేట్‌లెట్లను సేకరించడం సులభంగా సాధ్యమవుతుందని తెలిపారు. మరియు ఈ యంత్రం ఖరీదు సుమారు 40 లక్షల వరకు ఉంటుందని, ఒక సారి చేయడానికి ఉపయోగించే పరికరాలు సుమారు 15 వేల వరకు అవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్లేట్‌లెట్స్ ఒక గంటలో రక్తం నుండి విడుదలవుతాయి. విశేషమేమిటంటే దాత 72 గంటల తర్వాత మళ్లీ ప్లేట్‌లెట్లను దానం చేయవచ్చు. ఈ పద్ధతిని ఉపయోగించే రోగిలో ప్లేట్‌లెట్ల సంఖ్య 50,000 నుండి 60,000 వరకు పెరుగుతుంది. టెక్నిక్‌లో, గ్రహీతకు బ్లడ్ బ్యాంక్ నుండి అతని/ఆమె మ్యాచింగ్ గ్రూప్ యొక్క ప్లేట్‌లెట్స్ ఇవ్వబడతాయి. కాని %ాణా% ద్వారా ఏదైనా బ్లడ్ గ్రూపు దాత నుండి రక్తం దానం చేయబడుతుంది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఇమ్రాన్ అలీ పాథాలజీ, విభాగాధిపతి, చందు బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి మరియూ ఇతర వైద్యులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి"

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్ గౌడ్**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :**



నిజామాబాద్ రూరల్ ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం ఎల్‌పీజీ సబ్సిడీ పత్రాలను అర్హులైన వారికి పంపిణీ .. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామన్నారు. సిలిండర్ తీసుకున్న నాలుగు రోజుల్లో రాయితీ డబ్బులు జమ కాకుంటే సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని, త్వరలోనే అర్హులైన వారందరికి రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే.డాక్టర్. ఆర్.భూపతిరెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో : మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ , వాచర్ మల్లయ్య, గట్టు కొడారి, తోట రాజన్న, కమ్మరి గంగాధర్, నిఖిల్ రెడ్డి, రన్వీర్, శివ, మాణిక్యం, గంగాధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అచ్చీవ్ మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సిద్ధం చెయాలి

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 20 :**



బోధన్,సాలూర మండలాలకు చెందిన ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పట్టణంలోని డిప్యూటీ డిఈఓ కార్యాలయం నందు సముదాయ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులకు ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీపై మండల నోడల్ అధికారి నాగయ్య రివ్యూ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసీపై ప్రాథమిక స్థాయిలో విద్యార్థులను పరీక్షకు సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో మాదిరి పాఠ్య బోధన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బలచంద్రం,అర్సోద్దిన్, రిసోర్స్ పర్సన్స్ రాకేష్, శ్రీదేవి,హనుమాండ్లు,సి ఆర్ పి లు విజయ్,బాబు, షఫీ,ఉపాయాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక అయినా 15మంది ఉపాధ్యాయులను శుక్రవారం రోజున పూలమాలు మరియు శాలువాలతో ఘనంగా సన్మనించారు. ఈ సందర్భంగా యం ఈ వో గణేష్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అలాగే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లితండ్రుల తరువాత ఉపాధ్యాయులే అని విద్యార్థి దశ నుంచే వారికి విద్య బుద్ధులు నేర్పించి వారిని ఉన్నత స్థాయిలో నిలబెట్టడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. మరియు దేశంలోనే అత్యున్నత పదవిని అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కూడా ఉపాధ్యాయ వృత్తి ద్వారా రాష్ట్రపతి పదవి వరకు వెళ్లారని అన్నారు. కావున ప్రస్తుత తరుణంలో అధ్యాపకులు భావిభారత పౌరులైన విద్యార్థులకు బంగారు భవిష్యత్తును చూపించాలని అధ్యాపకులను ఉద్దేశించి అన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫిరోజ్, సోమలింగం గౌడ్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, అనురాధ, తదితర అధ్యాపకులు మరియు ఎంపీడీవో మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

